
GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID: sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

Happy 75th Independence Day
క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 14-07-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# ధాన్యం టెండర్లకు సన్నాహాలు



- జిల్లాలో 1.20లక్షల మెట్రిక్ టన్నుల ప్రతిపాదన
- రెండు, మూడు రోజుల్లో నోటిఫికేషన్
- ప్రైవేట్ గోదాముల నుంచి ధాన్యం తరలింపే లక్ష్యం
- నెలకు రూ.1.50కోట్ల అద్దె భారం నుంచి ఊరట

**నల్లగొండ, (క్రైమ్ మిర్రర్):** యాసంగి సీజన్‌లో అంచనాలకు మించి వచ్చిన దిగుబడిని రికార్డు స్థాయిలో సేకరించిన ధాన్యాన్ని టెండర్ల ద్వారా విక్రయించేందుకు పౌరసరఫరాలశాఖ సన్నాహాలు చేస్తోంది. జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా యాసం గి సీజన్‌లో రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని మిల్లర్ల వద్ద నిల్వ సామర్థ్యం లేకపోవడంతో ప్రైవేట్ ఇంటర్మీడియట్ గోదాముల్లో నిల్వ చేశా రు. ఈ గోదాముల అద్దె భారం నుంచి తప్పించుకోవడమేగాక, రానున్న వానాకాలం ధాన్యం సేకరణ నాటికి గోదాములను ఖాళీగా ఉంచాలనే లక్ష్యంగా టెండర్లు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దపౌరసరఫరాలశాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ప్రకటించిన మిషన్ కే-100 (వంద రోజుల) కార్యాచరణలో భాగంగా దొడ్డు రకం ధాన్యం విక్రయానికి టెండర్లు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అధికంగా ధాన్యం సేకరణ చేసిన జిల్లాల్లో సుమారు 7లక్షల టన్నులను వేలం ద్వారా విక్రయించాలని నిర్ణయించారు. లక్ష్యానికి మించి ధాన్యం సేకరణ చేసిన జిల్లాలో 1.20లక్షల మెట్రిక్ టన్నులకు టెండర్ నిర్వహించడానికి అవసరమైన ముందస్తు ఏర్పాట్లు జిల్లా అధికారులు పూర్తిచేశారు.

మిగతా 2లో

### రూ.1.50 కోట్ల అద్దె చెల్లింపు

పౌరసరఫరాల సంస్థకు ఆర్థిక భారం తప్పించడమేగాక, ప్రైవేట్ గోదాముల్లో భద్రత వంటి సమస్యల నుంచి ఊర ట కల్పించేందుకు మిషన్ కే-100 కార్యాచరణను అమలు చేస్తున్నారు. జిల్లాలో ప్రైవేట్ గోదాముల్లో సుమారు 1.24లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం నిల్వ ఉంది. ఈ గోదాములకు నెల కు 40కిలోల బస్తాకు రూ.5 అద్దె చెల్లించాల్సి ఉంటుంది. ఈ లెక్కన జిల్లాలో ప్రైవేట్ గోదాముల్లో ఉన్న 30లక్షల బస్తాల ధాన్యానికి ప్రతీ నెల రూ.1.50కోట్ల అద్దె చెల్లిస్తున్నారు. మిషన్ కే-100 కార్యాచరణలో త్వరితగతిన ధాన్యం విక్రయం, ఎఫ్‌సీఐకి కేటాయింపు, నిధుల సమీకరణ అంశంలో భాగంగా జిల్లాలో 1.20లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని టెండర్ ద్వారా విక్రయించనుండటంతో నెలకు సుమారు రూ.1.50కోట్ల అద్దె భారం తప్పనుంది.

# ప్రజావాణికి 71 ఫిర్యాదులు..

**పెండింగ్ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించండి**

**ప్రతి సోమవారం వసతి గృహాల తనిఖీలకు కలెక్టర్ ఆదేశాలు**



2లో

# 16 నుంచి ఆషాఢ బోనాలు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఆషాఢ మాస బోనాల జాతరను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం విస్తృతత ఏర్పాట్లు చేపట్టిందని మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 16న గోలొండ జగదాంబ మహంకాళి ఆలయంలో బోనాలు ప్రారంభమవుతాయన్నారు. జూలై 20, 21, 22 తేదీల్లో బలంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవ ఉత్సవాల్లో భాగంగా 20న బలంపేట ఎల్లమ్మ అమ్మవారి ఎదురోలు ఉత్సవం, 21న అమ్మవారి కల్యాణం, 22న రథోత్సవం జరగనుందన్నారు. ఆగస్టు 2న ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో బోనాలు, ఆగస్టు 3న రంగం, ఆగస్టు 9న లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారి బోనాలతో పాటు, ప్రధాన దేవాలయాల్లో జరిగే ఉత్సవాలకు ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. 3,427 దేవాలయాలకు బోనాల ఉత్సవాల కోసం రూ. 15.5 కోట్లు 15 కోట్ల 5 లక్షల 41 వేల 150 రూపాయలు విడుదల చేసినట్లు మంత్రి పేర్కొన్నారు.



# ప్రజావాణికి 71 ఫిర్యాదులు..

క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి : నాగర్‌కర్నూల్ జిల్లాలో ప్రజల నుంచి అందుతున్న ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం లేకుండా, అన్ని శాఖలు పెండింగ్‌లో ఉన్న వినతులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి 71 ఫిర్యాదులు జిల్లా అదనపు కలెక్టర్లు దేవ సహాయం, అరుణా రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల పెండింగ్ ఫిర్యాదులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక్కో శాఖలో పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల సంఖ్యను పరిశీలించిన కలెక్టర్, ఆలస్యానికి గల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో ప్రభుత్వ కార్యాలయాలను ఆశ్రయిస్తారని, వారి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత సమయంలో పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఫిర్యాదుల పరిష్కారంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అవసరమైతే క్షేత్రస్థాయిలో విచారణ చేసి నివేదికలు సమర్పించాలని సూచించారు. సమీక్షలో పెండింగ్ లో ఉన్న ఫిర్యాదులన్నింటినీ వెంటనే పరిశీలించి అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

**ప్రతి సోమవారం వసతి గృహాల తనిఖీలు**

ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాల నిర్వహణపై కూడా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ప్రతి సోమవారం ఒక్కో శాఖ అధికారి తప్పనిసరిగా ఒక వసతి గృహాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించాలని ఆదేశించారు. భవనాల పరిస్థితి, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్, సిబ్బంది కొరత, భద్రత వంటి అంశాలను పరిశీలించి నివేదిక సమర్పించాలని సూచించారు.
ఒకే వసతి గృహాన్ని కాకుండా ప్రతి వారం వేర్వేరు హాస్టళ్లను సందర్శిస్తే జిల్లాలోని అన్ని వసతి గృహాల వాస్తవ పరిస్థితులు తెలుస్తాయని, సమస్యల తీవ్రతను అంచనా వేసి తగిన పరిష్కార చర్యలు తీసుకోవడం సులభమవుతుందని , ప్రస్తుతం ఉన్న వనరులను సమర్థంగా వినియోగించి విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించేలా అధికారులు వినూత్న ఆలోచనలతో ముందుకు రావాలని సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలనలో వెలుగుచూసిన సమస్యలు." మీక్ష సందర్భంగా ఇటీవల వివిధ వసతి గృహాలను పరిశీలించిన అధికారులు తమ నివేదికలను కలెక్టర్‌కు వివరించారు. అమ్రాబాద్ ఎస్సీ బాలుర వసతి గృహంలో తాగునీటి సౌకర్యం సక్రమంగా లేదని, విద్యార్థుల కమిటీ ఇంకా ఏర్పాటు కాలేదని తెలిపారు. అలాగే ఉురుకొండ వసతి గృహంలో గతంలో 33 మంది విద్యార్థులు ఉండగా, ఈ విద్యా సంవత్సరంలో కేవలం 8 మంది మాత్రమే చేరారని, దీనికి ప్రధాన కారణాలుగా కాంపౌండ్ వాల్ లేకపోవడం, పరిసరాల్లో పారిశుధ్యం సరిగా లేకపోవడం, పాముల బెడద వంటి సమస్యలను అధికారులు వివరించారు. ఈ నివేదికలను పరిశీలించిన కలెక్టర్, క్షేత్రస్థాయి తనిఖీల ద్వారా సమస్యలను గుర్తించడమే కాకుండా వాటికి శాశ్వత పరిష్కార మార్గాలను కూడా రూపొందించవచ్చని అన్నారు. విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, విద్యకు అనుకూల వాతావరణం కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్యమని పేర్కొంటూ, అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించి సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలని

# ధాన్యం టెండర్లకు సన్నాహాలు

జిల్లాలో ఈ యాసంగి సీజన్‌లో రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి వచ్చింది. జిల్లాలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా సుమారు 5.22లక్షల మె ట్రిక్ టన్నుల ధాన్యాన్ని అధికారులు సేకరించారు. జి ల్లాలోని రైస్ మిల్లులతో పాటు ప్రభుత్వ గోదాముల్లో నిల్వ సామర్థ్యం లేకపోవడంతో ఈ ధా న్యాన్ని జిల్లాతో పాటు ఇతర జిల్లాల్లో ప్రైవే ట్‌కు చెందిన మొత్తం 24 గోదాముల్లో సుమారు 1.20లక్షల మెట్రిక్ టన్నులు నిల్వ చేశారు. అయితే పౌరసరఫరాలశాఖ టెండర్ల ద్వారా ధాన్యాన్ని విక్రయించాలని నిర్ణయించింది. దీంతో అద్దె, భద్రత వంటి సమస్యలు ఉన్న ప్రైవేట్ గోదాముల్లోని ధాన్యం విక్రయించేందుకు జిల్లా అధికార యంత్రాంగం ప్రతిపాదించింది. మార్గదర్శకాలమేరకు ధాన్యం విక్రయించేందుకు నాణ్యత పరిశీలన, తదితర అంశాలను పూర్తిచేసి సంసిద్ధమైంది. వానాకాలం పంట దిగుబడి రాకముందే ధాన్యం సేకరణకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లపై పౌరసరఫరాలశాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర మిషన్ కే-100 (వంద రోజుల) కార్యాచరణను రూపొందించారు. ఈ ప్రత్యేక మిషన్ ద్వారా 100 రోజుల విస్తృత ప్రణాళికను అమలు చేయాలని నిర్ణయించారు. వానాకాలం పంట దిగుబడి వచ్చే వర కు పౌరసరఫరాలశాఖ తిరిగి ధా న్యం సేకరణకు అవసరమైన గోదాములు, రవాణా, ఆర్థికపర సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ఎఫ్‌సీఐ పాత బకాయిలను విడుదల చేయాలని ఒత్తిడి చేయడంతోపాటు, కొత్తగా బియ్యం అప్పగించేందుకు చర్యలు తీసుకోనున్నారు. తద్వారా వానాకాలం ధాన్యం సేకరణకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు కార్యాచరణను అమలు చేయనున్నారు.

**నాలుగైదు రోజుల్లో టెండర్ నోటిఫికేషన్**

జిల్లాతో పాటు సూర్యాపేట, మెదక్, వనపర్తి, జనగామ, సిరిసిల్ల, భూపాలపల్లి, మహబూబాబాద్, మేడ్చల్, రంగారెడ్డి, కరీంనగర్ తదితర జిల్లాల్లో దొడ్డు రకం ధాన్యం విక్రయానికి టెండర్ నిర్వహణ బాధ్యతను ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించారు. పలు జిల్లాల్లో 7లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం టెండర్ నిర్వహణకు ఇ-టెక్ ఇన్నోవేటివ్ సర్వీసట?కు బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. ఐఆర్-64 లేదా 1010 రకాలను చెందిన ధాన్యం విక్రయానికి ఈ సంస్థ గ్లోబల్ టెండర్లను ఆహ్వానించనుంది. జిల్లాలో సైతం 1.20లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని టెండర్ల ద్వారా విక్రయించేందుకు నాలుగైదు రోజుల్లో నోటిఫికేషన్ విడుదల కానుంది. ఈ నోటిఫికేషన్‌లో కనీస ధరతో పాటు చెల్లింపులు, తదితర నియమ నిబంధనలను ప్రకటించనున్నారు.

**జిల్లాలో ధాన్యం విక్రయానికి ఏర్పాట్లు: హరికృష్ణ, పౌరసరఫరాలశాఖ జిల్లా మేనేజర్**

మిషన్ కే-100 వంద రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలో ఇంటర్మీడియట్ గోదాముల్లో నిల్వ ఉన్న ధాన్యం విక్రయానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రభుత్వం నియమించిన ఏజెన్సీ గ్లోబల్ టెండర్లను ఆహ్వానించి ధాన్యం విక్రయించనుంది. ఈమేరకు త్వరలోనే కనీస విక్రయ ధర, నియమనిబంధనలతో కూడిన నోటిఫికేషన్ విడుదల కానుంది.





## బీఎల్‌ఏలు అప్రమత్తంగా పనిచేయాలి:


**గొంగిడి సునీత మహేందర్ రెడ్డి**

రాజాపేట, జూలై 13(క్రైమ్ మిర్రర్ ): ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్‌ఏలు) కీలక పాత్ర పోషించాలని ఆలేరు నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం రాజాపేటలో నిర్వహించిన బీఎల్‌ఏల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన వారందరి పేర్లు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చూడాలని సూచించారు. ఓటరు జాబితాలో పొరపాట్లు, నకిలీ నమోదులు, అనర్హుల పేర్లు లేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. ఒక వ్యక్తి పేరు రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఓటరుగా నమోదై ఉండడం చట్టవిరుద్ధమని, అలాంటి అంశాలపై ఎన్నికల అధికారులు కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అందువల్ల ప్రతి ఒక్కరూ ఒకే చోట మాత్రమే ఓటరుగా నమోదు చేసుకోవాలని, చట్టాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రతి 20 సంవత్సరాలకు ఒకసారి జరిగే ప్రత్యేక ఓటరు జాబితా సవరణను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, అర్హులైన కొత్త ఓటర్లను నమోదు చేయడంతో పాటు అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపులను సకాలంలో పూర్తి చేయాలని బీఎల్‌ఏలకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల్ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్,సంధిల భాస్కర్ గౌడ్ గుంటి మధుసూదన్ రెడ్డి ఎర్రగోకుల జశ్వంత్ బోగ హరినాథ్ పల్లె సంతోష్ చింతల సంపత్ గుర్రం నర్సిములు బూర్గు నర్సిరెడ్డి సోమలింగం కర్నాకర్ రెడ్డి రెడ్డబోయిన రాజు మేక వెంకటేశ్వర్ రెడ్డి చెరుకు కనకయ్య సామల రమేష్ సత్యనారాయణ రెడ్డి నాగిగ్రి గోపి బిళ్ళ కుదురు రాజు వేముల సంపత్ గంధమల్ల సురేష్ లక్ష్మయ్య రవి నీల బిక్షపతి బాలకృష్ణ కట్కూరి రమేష్ నాయకులు, బీఎల్‌ఏలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి : బోయపల్లి రాఘువేందర్ రెడ్డి



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) నాదర్గుల్ డివిజన్ లోని అల్మాస్‌గూడలో వార్డు కార్యాలయం మరియు ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన సర్ ప్రక్రియ కార్యక్రమంలో ఏఐసీసీ విచార్ విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పరిశీలించిన ఆయన, అర్హులైన ఓటర్లు తమ వివరాలను నమోదు చేసుకోవడం, అవసరమైన సవరణలు చేయించుకోవడం, అనర్హత మరియు దొంగ ఓట్లను తొలగించే ప్రక్రియలో భాగస్వాములు కావాలని సూచించారు. అదే విధంగా, అక్కడికి వచ్చిన ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలను అందజేసి, వాటిని సరైన వివరాలతో పూర్తిగా నింపి సంబంధిత అధికారులకు సమర్పించాలని సూచించారు. ప్రతి అర్హుడి ఓటు హక్కు పరిరక్షించబడేలా, ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండేలా ప్రతి ఒక్కరూ సర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాఘవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.




# భారతి నగర్‌లో పారిశుద్ధ్య సమస్యలపై కమిషనర్‌కు వినతి

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 13:** భారతి నగర్ డివిజన్‌లో పారిశుద్ధ్య సమస్యల పరిష్కారంతో పాటు పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మాజీ కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ శ్రీమతి సృజనను కోరారు. కమిషనర్ కార్యాలయంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి, బీహెచ్ఈఎల్ హాల్ట్ ఎంఎంటీఎస్ స్టేషన్ నుంచి విద్యుత్‌నగర్ వరకు ప్రతిపాదిత బీటీ రోడ్డు పనులు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని, టెండర్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా డివిజన్‌లో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచాలని, పార్కులు, ఖాళీ స్థలాలు, పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించి పరిశుభ్రత చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. డివిజన్ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సింధు ఆదర్శ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# త్వరితగతిన ప్రతి ఒక్కరూ ఓటరు సవరణ ఫారాలు పూర్తి చేయాలి

**సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహా గౌడ్**



**మునుగోడు క్రైమ్ మిర్రర్ జూలై 13):** గ్రామ పంచాయతీ పరిధిలోని అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితా సవరణ ఫారాలను నింపి,వెంటనే సంబంధిత అధికారులకు అందజేయాలని గ్రామ సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహా గౌడ్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఓటరు నమోదు, మార్పులు లేదా చేర్పుల కొరకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని,జూలై 24 వరకు బూత్ లెవల్ అధికారులకు అందజేయాలని ఈ అవకాశాన్ని గ్రామస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఓటరు ఫారాలు నింపేటప్పుడు ఎలాంటి తప్పులు దొర్లకుండా, సరైన వివరాలతో జాగ్రత్తగా పూర్తి చేయాలి.గడువు ముగియడానికి సమయం చాలా తక్కువగా ఉన్నందున, గ్రామస్తులెవరూ ఆలస్యం చేయకుండా త్వరితగతిన తమ ఫారాలను పూర్తి చేసి సంబంధిత అధికారులకు సమర్పించాలన్నారు.ఫారాలు నింపే విధానంపై ఏవైనా సందేహాలు లేదా అర్థం కాని విషయాలు ఉంటే, వెంటనే గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ధ్యేయంగా ప్రజలంతా బాధ్యతగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహా గౌడ్ కోరారు.

# సంగారెడ్డి జిల్లా దళిత జర్నలిస్టు ఫోరం అధ్యక్షునిగా రామని అశోక్



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 13:** దళిత జర్నలిస్టు ఫోరం (డీజేఎఫ్) సంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా సీనియర్ జర్నలిస్టు రామని అశోక్ నియమితులయ్యారు. ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కాశపాగు జాన్ ఆదేశాల మేరకు ఈ నియామకాన్ని చేపట్టినట్లు రాష్ట్ర అధ్యక్షుడు తలారి యాదగిరి, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు రాపాక విజయ్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రామని అశోక్‌పై ఉన్న విశ్వాసంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు. జిల్లాలో మండల, పట్టణ, నియోజకవర్గ స్థాయి కమిటీలను త్వరితగతిన పూర్తి చేసి సంస్థను బలోపేతం చేయాలని సూచించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మహాసభల నిర్వహణకు సహకరించాలని కోరారు. నూతన జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన రామని అశోక్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కాశపాగు జాన్, రాష్ట్ర అధ్యక్షుడు తలారి యాదగిరి, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు రాపాక విజయ్ రాజుకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని దళిత జర్నలిస్టులు, ఇతర పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి ముందుండి పనిచేస్తానని చెప్పారు. జర్నలిస్టుల సమస్యలను రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రతి జర్నలిస్టుకు న్యాయం జరిగేలా సంస్థ తరపున నిరంతరం పోరాడుతానని స్పష్టం చేశారు. ఈ నియామకంపై జిల్లాలోని పలువురు జర్నలిస్టులు, సామాజిక సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ రామని అశోక్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# మానసిక ఎదుగుదలకు నులి పురుగులు ప్రధాన అవరోధంగా మారుతాయి

**గ్రామ పంచాయతీ సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహా గౌడ్**

**ఘనంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం**

**విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ**




**మునుగోడు క్రైమ్ మిర్రర్:** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ పాలకూరి రమాదేవి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం సర్పంచ్ స్వయంగా పాఠశాల విద్యార్థులకు నులిపురుగుల నివారణ టాబ్లెట్లను వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు నులిపురుగులు ప్రధాన అవరోధంగా మారుతాయని, అందుకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు తప్పనిసరిగా ఈ మాత్రలను వేయించి, వారిని ఆరోగ్యవంతమైన బాలలుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ నర్మద మాట్లాడుతూ 1 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఈ మాత్రలు ఎంతో సురక్షితమైనవని, వీటి ద్వారా రక్తహీనత నివారణ జరిగి పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మర్రిపల్లి తండాలో ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** చారకొండ మండల పరిధిలోని మర్రిపల్లి తండా గ్రామంలో ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) డిజిటలైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు. గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, ఓటరు జాబితా డిజిటలైజేషన్ పనుల పురోగతిని నేరుగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారి (బీఎల్ఓ)తో కలెక్టర్ మాట్లాడి గ్రామంలో మొత్తం ఓటర్ల సంఖ్య, కొత్తగా నమోదవుతున్న ఓటర్లు, పేరు మార్పులు, చిరునామా మార్పులు, తొలగింపులు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, వాటి పరిశీలన తదితర అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని సూచించారు. డిజిటలైజేషన్ ప్రక్రియలో నాణ్యతకు ఏమాత్రం భంగం కలగకుండా వేగవంతంగా పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రతిరోజూ నిర్దేశిత లక్ష్యాలను సాధిస్తూ ఈ నెల 24వ తేదీలోగా ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ఓటరు జాబితా ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత కీలకమని, అందువల్ల ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఖచ్చితత్వంతో నమోదు చేయాలని సూచించారు. ఎలాంటి నిర్లక్ష్యం లేదా పొరపాట్లకు తావు లేకుండా విధులను నిర్వహించాలని బీఎల్ఓలు, సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. గ్రామస్తులతో మాట్లాడిన జిల్లా కలెక్టర్ అక్కడి వారి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి సంబంధించిన అంశాన్ని గ్రామస్థులు ఆ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామపంచాయతీ భవనం నిర్మాణం పూర్తయినప్పటికీ, భవన నిర్మాణానికి స్థలం దానం చేసిన దాతలు తమకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు కలెక్టర్‌కు వివరించారు. దీనిపై వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ గ్రామపంచాయతీ భవనాన్ని సందర్శించి పరిశీలించారు. భవన నిర్మాణానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థల దాతల ఫిర్యాదుపై సంబంధిత నిబంధనల ప్రకారం సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ పర్యటన సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది, బూత్ లెవల్ అధికారి, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు ఉన్నారు.

# చారకొండ కేజీబీవీ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**విద్యార్థినులతో ముచ్చటించి విద్యా ప్రమాణాల పరిశీలన.. మెనూ అమలుపై ఆరా**



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కేజీబీవీల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడంతో పాటు విద్యార్థినులకు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలు నాణ్యతతో అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ప్రత్యేక అధికారిని, ఉపాధ్యాయులను ఆదేశించారు. చారకొండ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) సోమవారం ఉదయం ఆయన ఆకస్మికంగా సందర్శించి పాఠశాల నిర్వహణ, విద్యాబోధన, వసతి, భోజన ఏర్పాట్లు, విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ, తరగతి గదులు, పరిశుభ్రత, తాగునీటి సదుపాయాలు, వసతి గదులను పరిశీలించి కలెక్టర్ సంతృప్తిని వ్యక్తంచేశారు. అనంతరం 9వ తరగతి తరగతి గదికి వెళ్లి విద్యార్థినులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. జీవశాస్త్రం సబ్జెక్టుకు సంబంధించిన ప్రశ్నలు అడిగి వారి అభ్యాస స్థాయిని అంచనా వేశారు. పాఠ్యాంశాలపై విద్యార్థినుల అవగాహనను పరిశీలిస్తూ, ప్రతి అంశాన్ని పూర్తిగా అర్థం చేసుకుని చదివితేనే పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించవచ్చని కలెక్టర్ బాలికలకుసూచించారు. అనంతరం విద్యార్థినులతో ఆత్మీయంగా ముచ్చటించిన కలెక్టర్, కేజీబీవీలో విద్యాభ్యాసానికి సంబంధించిన వాతావరణం, హాస్టల్ సౌకర్యాలు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, భద్రత, వైద్య సేవలు తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులు తమకు ఎదురయ్యే ఏ చిన్న సమస్యనైనా సంకోచం లేకుండా ఉపాధ్యాయులు, ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలో విద్యార్థినులకు అందిస్తున్న భోజన నాణ్యతపై ప్రత్యేకంగా దృష్టి సారించిన కలెక్టర్, ప్రభుత్వం నిర్దేశించిన వారాంతపు మెనూను పరిశీలించారు. మెనూ ప్రకారం ప్రతిరోజూ ఆహారం అందిస్తున్నారా లేదా అనే విషయాన్ని నేరుగా విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. భోజనం రుచి, నాణ్యత, పరిమాణం, పోషకాహార ప్రమాణాలపై కూడా కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన ఆహారం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉపాధ్యాయులతో మాట్లాడిన కలెక్టర్, బాలికల విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో పనిచేయాలని, ప్రతి విద్యార్థిని నేర్చుకునే సామర్థ్యాన్ని నిరంతరం అంచనా వేస్తూ వెనుకబడిన వారికి అదనపు శిక్షణ అందించాలని చెప్పారు. ఇంటర్మీడియట్, పదో తరగతుల విద్యార్థినులకు ప్రత్యేక అధ్యయన ప్రణాళిక రూపొందించి అత్యుత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి పాఠాన్ని సులభంగా అర్థమయ్యే విధంగా బోధిస్తూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సూచించారు. విద్యార్థినులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ...., ప్రభుత్వం బాలికల విద్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఉచిత విద్య, వసతి, పోషకాహారం, పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు తదితర సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోందని గుర్తు చేశారు. ఈ అవకాశాలను ప్రతి విద్యార్థిని సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. క్రమశిక్షణ, కష్టపడి చదివే అలవాటు, సమయపాలన విజయానికి పునాది అని కలెక్టర్ తెలిపారు. అలాగే ఉపాధ్యాయులు బోధించే ప్రతి అంశాన్ని శ్రద్ధగా విని, ఇంటి వద్ద కూడా పునశ్చరణ చేస్తూ అన్ని సబ్జెక్టుల్లో ప్రతిభ కనబరచాలని విద్యార్థినులకు సూచించారు. విద్యతోనే భవిష్యత్తు ఉజ్వలంగా మారుతుందని, తల్లిదండ్రులు, పాఠశాల, జిల్లా గర్వపడేలా ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీల బలోపేతానికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని, వాటి లక్ష్యం ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమేనని కలెక్టర్ తెలిపారు. కేజీబీవీ ప్రత్యేక అధికారి, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేస్తే పాఠశాలలో మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తాయని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంట చారకొండ తహసిల్దార్ ఉమా, కేజీబీవీ ప్రత్యేక అధికారి మంజుల, గ్రామ సర్పంచ్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మహదేవపూర్‌లో కుమ్మరికుంట కబ్జా కలకలం..!!

- ప్రజావాణిలో జిల్లా యంత్రాంగానికి వినతిపత్రం సమర్పణ
- అక్రమ కబ్జాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి
- సమగ్ర విచారణ చేపట్టాలని అధికారులను కోరిన ఎమ్మార్పీఎస్



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ జిల్లా మహదేవపూర్ మండలంలోని కుమ్మరికుంట కబ్జా వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. ఈ అంశంపై సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ అధికారికంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో కుమ్మరికుంటను కొందరు అక్రమంగా ఆక్రమించుకున్నారని, దీనివల్ల చెరువుపై ఆధారపడి సాగు చేస్తున్న రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. చెరువు భూములు, పరిధి, ఆక్రమణలపై రెవెన్యూ, ఇరిగేషన్ తదితర సంబంధిత శాఖలతో సమగ్ర విచారణ నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కలెక్టర్‌ను కోరారు. కుమ్మరికుంట ప్రభుత్వ ఆస్తి కావడంతో దానిని కబ్జాల నుంచి విముక్తి చేసి పరిరక్షించాలని, చెరువు స్వరూపాన్ని కాపాడడంతో పాటు రైతుల సాగునీటి హక్కులను రక్షించేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అక్రమాలకు పాల్పడిన వ్యక్తులను గుర్తించి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజావాణిలో అందజేసిన వినతిపత్రాన్ని స్వీకరించిన జిల్లా యంత్రాంగం సంబంధిత శాఖల ద్వారా పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ వ్యవహారంపై జిల్లా అధికారులు త్వరితగతిన స్పందించి కబ్జాలపై స్పష్టత తీసుకురావాలని, రైతుల హక్కులను పరిరక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

## బీజేపీ ఎండోమెంట్ సెల్ రంగారెడ్డి రూరల్ జాయింట్ కన్వీనర్‌గా ఆర్. సతీష్ కుమార్ (నరేష్) నియామకం



**క్రైమ్ మిర్రర్, శంకర్‌పల్లి:** బీజేపీ ఎండోమెంట్ సెల్ తెలంగాణ (ధార్మిక విభాగం) రాష్ట్ర కన్వీనర్ అన్న వజ్జల సూర్యప్రకాశ్ చేతుల మీదుగా రంగారెడ్డి రూరల్ జిల్లా జాయింట్ కన్వీనర్‌గా నియమితులైన ఆర్. సతీష్ కుమార్ (నరేష్) అధికారిక నియామక పత్రాన్ని నగరంలోని పార్టీ కార్యాలయంలో అందుకున్నారు. ఈ సందర్భంగా ఆర్. సతీష్ కుమార్ (నరేష్) తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి, ఎండోమెంట్ సెల్ రాష్ట్ర కన్వీనర్ అన్న వజ్జల సూర్యప్రకాశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ధార్మిక విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ, రంగారెడ్డి రూరల్ జిల్లాలో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అంకితభావంతో పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

# అంకిరెడ్డి గూడెం సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలి

- ప్రజావాణిలో కలెక్టర్ కు వార్డు సభ్యుల ఫిర్యాదు...



**చౌటుప్పల్,జులై 13, క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల మండలం , అంకిరెడ్డిగూడెం గ్రామ పంచాయతీలో దివీస్ పరిశ్రమ సిఎస్ఆర్ నిధులు రూ,98 లక్షల వ్యయంతో జరుగుతున్న సీసీ రోడ్డు పనులలో సర్పంచ్ మల్లేష్ గౌడ్ తెలంగాణ పంచాయత్ రాజ్ - 2018 చట్టాన్ని ఉల్లంఘించారని ఉప సర్పంచ్,వార్డు సభ్యులు ఆరోపిస్తూ సోమవారం గ్రీవెన్స్ డే లో కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. నిబంధనలకు విరుద్ధంగా విధులను ఉల్లంఘన చేస్తూ, అధికార దుర్వినియోగంకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. తమ అనుచరులకు మద్దుతు ఇస్తూ గ్రామ పంచాయతీ భూములను , రోడ్లను ఆక్రమించుకుంటున్నారని తెలిపారు. ప్రజల ఆస్తులను కాపాడవలసిన సర్పంచ్ రోడ్డు ఆక్రమణకు ప్రత్యక్షంగా ప్రోత్సహిస్తున్నారన్నారని,పలు అక్రమాలకు పాల్పడుతున్న అక్కిరెడ్డిగూడెం సర్పంచ్ పై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. రోడ్డుపై అక్రమంగా నాటిన కడీలు తొలగించాలని, ఆగిపోయిన గ్రామ సీసీ రోడ్డు పనులు పూర్తి చేసి , అభివృద్ధి పనులు పూర్తి చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ వలందాసు మహేష్ , వార్డు సభ్యులు బత్తుల అనూష , పాలెం వెంకటేష్ , ముద్దం లింగస్వామి , దొడ్ల అండాలు , దండుగుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

**చౌటుప్పల్, జులై 13, క్రైమ్ మిర్రర్,** : పిల్లలలో నులిపురుగుల వ్యాప్తిని అరికట్టేందుకు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా సోమవారం చౌటుప్పల్ బంగారిగడ్డ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో అల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, వార్డు కౌన్సిలర్స్ బత్తుల జయమ్మ,హన్ను బాయ్,పాక చిరంజీవి, చింతల ఉమా సాయిలు తో కలిసి విద్యార్థులకు నులిపురుగుల మాత్రాలను అందజేశారు . నులిపురుగుల వల్ల వచ్చే రక్తహీనత, పోషకాహార లోపం వంటి సమస్యలను తగ్గించడంలో ఇవి ఉపయోగపడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, ఆశ వర్కర్లు, కళాశాల,పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





## ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి:లిజిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశం**

**క్రైమ్ మిర్రర్, నల్గొండ బ్యూరో:** ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో ఆశించిన స్థాయిలో వర్షపాతం లేకపోవడంతో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వినతులు స్వీకరించిన అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షాభావ పరిస్థితులు ఉన్నందున జిల్లాలో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, హాస్టళ్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండల స్థాయి అధికారులు ప్రతి రెండు వారాలకు ఒకసారి హాస్టళ్లు, పీహెచ్‌సీలు, అంగన్‌వాడీ కేంద్రాలను తప్పనిసరిగా తనిఖీ చేసి, వాటి నివేదికలను స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ సమర్పించాలని సూచించారు. పాఠశాల విద్యార్థుల యూనిఫాంను ఈ నెల 15వ లోగా రెసిడెన్సియల్ పాఠాశాలల బాలికలకు పంపిణీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈ సోమవారం మొత్తం 105 దరఖాస్తులు రాగా, రెవెన్యూ శాఖ కు 55, తక్కిన శాఖలకు 50 వచ్చాయి.రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు ప్రజల వద్ద నుండి దరఖాస్తుల స్వీకరించారు.

## ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను పరిశీలించిన ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్

**క్రైమ్ మిర్రర్ శంకర్‌పల్లి:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) నమోదు ప్రక్రియను పరిశీలించేందుకు శంకర్‌పల్లి ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్ సోమవారం మహాలింగాపూర్, గాజులగూడ, లక్ష్మారెడ్డిగూడ గ్రామాల్లోని బీఎల్‌వో కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను పరిశీలించి, సిబ్బందికి అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. అలాగే ప్రజాప్రతినిధులు గ్రామాల్లో ఇంకా నమోదు చేసుకోని అర్హులైన ఓటర్లను గుర్తించి బీఎల్‌వో కేంద్రాలకు పంపించి ఎస్ఐఆర్ నమోదులో భాగస్వాములు అయ్యేలా చొరవ తీసుకోవాలని కోరారు. ప్రతి అర్హుడి పేరు ఓటర్ల జాబితాలో నమోదు కావడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గిరిరాజు, ఏపీఓ నాగభూషణం, సంబంధిత బీఎల్‌వోలు, పంచాయతీ కార్యదర్శులు, బీఎల్‌వో సూపర్వైజర్లు పాల్గొన్నారు.



# ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమ నాయకులను ప్రభుత్వం గుర్తించాలి

**ప్రభుత్వం ఇచ్చే అన్ని రకాల పథకాలు వారికి అందించేలా కృషి చేయాలి: జేఏసీ వెంకన్న**



**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు కేశవరావు, కోదండరాం,మంత్రి పొన్నం ప్రభాకర్,మోతే శోభన్ రెడ్డి రాములు నాయక్ ల ఆహ్వానం మేరకు సోమవారం మల్కాజ్గిరి జేఏసీ నాయకుడు వెంకన్నతో జేఏసీ కమిటీ సభ్యులు తెలంగాణ అమర జ్యోతి కమిటీ హాల్లో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేఏసీ వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఆత్మ బలిదానం చేసిన ఉద్యమకారుల కుటుంబాలకు ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని ప్రకటించాలని, ఉద్యమంలో పాల్గొని తదనంతర కాలంలో అనారోగ్యంతో మరణించిన కుటుంబాలను ఆదుకోని ప్రభుత్వం ప్రకటించే ప్యాకేజీలో చేర్చాలన్నారు. ఉద్యమకారులకు ఇస్తానని ప్రకటించిన 250 గజాలఇళ్ల స్థలాన్ని అందించి, ఆరోగ్య భీమాను అందించాలన్నారు. ఉద్యమకారుల కుటుంబాల పిల్లలకు విద్యాసంస్థల్లో ఆర్థికంగా తోడ్పాటున అందించి,ఉద్యమంలో విరోచితంగా పోరాడిన కొంతమంది మీద కేసులు నమోదు కాలేదు అటువంటివారిని గుర్తించేందుకు ఉద్యమంలో పోరాడిన స్థానిక జేఏసీలకు అవకాశం కల్పించాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో పత్రికా యాజమాన్యాలు సహకరించకున్నా ఆనాడు ఉద్యమానికి అండగా నిలబడి ఉద్యమ సమాచారాన్ని ప్రజలకు అందించిన స్థానిక పాత్రికేయ మిత్రులను గుర్తించి వారిని కూడా ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉద్యమానికి సంబంధం లేని కొంతమంది వ్యక్తులు జరిగిన ఉద్యమాన్ని ఉద్యమకారుల త్యాగాన్ని కొంతమంది తప్పుగా దోవ పట్టిస్తూ మల్కాజ్గిరి ఉద్యమాన్ని తామే చేసినట్టు చెప్పుకునేందుకు ప్రయత్నిస్తున్న వారిని గుర్తించి నిజమైన వారికి లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. మల్కాజ్గిరిలో కొంతమందికి ఉద్యమకారుల పేరుతో ఐడెంటి కార్డులో ఇస్తున్నామని మభ్యపెట్టి లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నరని, నిజమైన ఉద్యమకారులను ఏ పార్టీలో ఉన్న గుర్తించి కమిటీ చేసే సిఫారసుల మేరకు ప్రభుత్వం అందించే సహాయాన్ని నిజమైన ఉద్యమకారులకు చేరే విధంగా కృషి చేయాలని కోరారు. కమిటీ సభ్యులు కూడా నిజమైన సభ్యులను గుర్తించి తప్పకుండా న్యాయం చేస్తామని దానికి తగిన ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ వైస్ చైర్మన్ రెడ్డి పల్లి శ్రీనివాస్, రామచెర్ల నర్సింగ్, దయాకర్,బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కమిటీలో ఎన్నికైన పటాన్‌చెరు జర్నలిస్టులకు ఘన సన్మానం

- సంఘం బలోపేతం, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి
- జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ప్రథమ లక్ష్యం
- అక్రిడిటేషన్లు, ఇళ్ల స్థలాలపై ప్రభుత్వానికి వినతి
- త్వరలో వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు
- సంఘటితంగా ఉంటేనే జర్నలిస్టులకు బలం
- సంగారెడ్డి జిల్లా కమిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం
- జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి
- సీనియర్ జర్నలిస్టులు రామారావు, రమేష్, అశ్వక్, రాజశేఖర్ ల ఆధ్వర్యంలో
- జిల్లా కమిటీకి ఎన్నికైన సభ్యలకు సన్మానం, అభినందన సభ,
- పాల్గొన్న రాష్ట్ర కమిటీ సభ్యుడు అబ్దుల్ బాసిత్

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 13:** టీయూడబ్ల్యూజే-ఐజేయు సంగారెడ్డి జిల్లా నూతన కమిటీలో ఎన్నికైన పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన జర్నలిస్టులకు సోమవారం పటాన్‌చెరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ జర్నలిస్టులు రామారావు, అశ్వక్, రమేష్, రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, మాజీ అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు అబ్దుల్ బాసిత్, జిల్లా ప్రధాన కార్యదర్శి రుమాండ్ల అనిల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు పర్చ శ్రీనాథ్, జిల్లా సంయుక్త కార్యదర్శులు కే. శ్రీనివాస్ రెడ్డి, భూపాల్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి బసవేశ్వర్, ఈసీ సభ్యులు సయ్యద్ మజీద్ అలీ, మైకోటి శ్రీనివాస్ తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. అక్రిడిటేషన్లు, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు వంటి సమస్యలను రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. త్వరలో జర్నలిస్టులకు వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జర్నలిస్టులు సంఘటితంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో పనిచేస్తామని హామీ ఇచ్చారు. సభ్యుల సహకారంతో సంగారెడ్డి జిల్లా కమిటీని రాష్ట్రంలోనే ఆదర్శ కమిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమం నిర్వహించిన సీనియర్ జర్నలిస్టులు రామారావు, రమేష్, అశ్వక్, రాజశేఖర్ సన్మానితులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే-ఐజేయు నాయకులు, సభ్యులు, స్థానిక జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ఓటర్ల సందేహాల నివృత్తికి ప్రత్యేక హెల్ప్‌డెస్క్..!!

- ప్రారంభించిన రెవెన్యూ డివిజనల్ అధికారి హరికృష్ణ
- గడువులోగా ప్రతి అర్హుడైన ఓటరు తన వివరాలను సరిచేసుకోవాలి : హరికృష్ణ
- పారదర్శకమైన, తప్పులులేని ఓటరు జాబితా రూపకల్పనకు ప్రజల సహకారం : తహసీల్దార్ లక్ష్మి రాజయ్య




**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు ఓటర్లకు అవసరమైన సమాచారం, మార్గదర్శకత్వం అందించేందుకు భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ హెల్ప్‌లైన్ కేంద్రాన్ని రెవెన్యూ డివిజనల్ అధికారి హరికృష్ణ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్డీఓ హరికృష్ణ మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి అర్హుడైన ఓటరు భాగస్వామి కావడం అత్యంత అవసరమని తెలిపారు. ఓటరు నమోదు, పేరు సవరణ, చిరునామా మార్పు, వివరాల సరిదిద్దడం, అభ్యంతరాలు, దరఖాస్తుల నింపడం, అవసరమైన ధ్రువపత్రాలు వంటి అంశాలపై ప్రజలకు సరైన అవగాహన కల్పించేందుకు ఈ హెల్ప్‌లైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఓటర్లకు తలెత్తే ప్రతి సందేహానికి అధికారులు, సిబ్బంది ద్వారా తక్షణమే సమాధానాలు అందించడంతో పాటు, దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, ఎన్నికల సంఘం మార్గదర్శకాలపై పూర్తి సమాచారం అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రజలు అనవసరంగా ఇబ్బందులు పడకుండా ఒకే చోట అన్ని రకాల సేవలు పొందేలా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా ప్రతి అర్హుడైన ఓటరు తన వివరాలను పరిశీలించుకుని అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని ఆర్డీఓ సూచించారు. సరైన, పారదర్శకమైన, తప్పులులేని ఓటరు జాబితా తయారీలో ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజాస్వామ్య బలోపేతానికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆయన కోరారు. అనంతరం ఆర్డీఓ హెల్ప్‌లైన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన వివరాల కౌంటర్లను పరిశీలించి, అక్కడి సిబ్బందికి ఓటర్లకు మర్యాదపూర్వకంగా, వేగంగా సేవలు అందించాలని సూచించారు. కేంద్రానికి వచ్చే ప్రతి ఓటరికి అవసరమైన సమాచారం స్పష్టంగా అందించి, వారి సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మి రాజయ్య, జీపీటీ కిరణ్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది సాగర్, శ్రావణ్, రాజ్‌కుమార్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం విజయవంతం..!!

- అంబట్‌పల్లి పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన
- 96.32 శాతం మందికి నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్, పలిమెల మండలాల పరిధిలోని అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కళ్యాణి నేతృత్వంలో అంబట్‌పల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు నులిపురుగుల వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యక్తిగత పరిశుభ్రత ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కళ్యాణి మాట్లాడుతూ, నులిపురుగుల కారణంగా పిల్లల్లో తరచూ కడుపునొప్పి, రక్తహీనత, పోషకాహార లోపం, శారీరక ఎదుగుదల మందగించడం, చదువుపై ఏకాగ్రత తగ్గడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందని తెలిపారు. పిల్లల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు ఒకసారి జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మహాదేవ్‌పూర్, పలిమెల మండలాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత ప్రాథమిక పాఠశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, ప్రైవేటు పాఠశాలల్లో ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరాల వయస్సు వరకు ఉన్న పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. మొత్తం 2,494 మంది పిల్లలను లక్ష్యంగా నిర్దేశించగా, 2,402 మంది పిల్లలు మాత్రలు తీసుకోవడంతో 96.32 శాతం లక్ష్యాన్ని అధికారులు సాధించారు. ఆరోగ్య శాఖ అధికారులు పిల్లలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పలు ఆరోగ్య సూచనలు చేశారు. ఏ ఆహార పదార్థం తీసుకునే ముందు, మరుగుదొడ్డికి వెళ్లి వచ్చిన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని, చేతి గోర్లు చిన్నగా ఉంచుకోవాలని, పండ్లు, కూరగాయలను శుభ్రమైన నీటితో కడిగి తినాలని, స్వచ్ఛమైన తాగునీటినే ఉపయోగించాలని, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారు.

# కేజీబీవీ పాఠశాల,కళాశాలలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ



**చౌటుప్పల్, జులై 13, క్రైమ్ మిర్రర్:** పిల్లలలో నులిపురుగుల వ్యాప్తిని అరికట్టేందుకు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా సోమవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల, కళాశాలలో అల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, వైద్యాధికారి డాక్టర్ సుమన్ కళ్యాణ్, కౌన్సిలర్ల తో కలిసి విద్యార్థులకు నులిపురుగుల మాత్రలను అందజేశారు . నులిపురుగుల వల్ల వచ్చే రక్తహీనత, పోషకాహార లోపం వంటి సమస్యలను తగ్గించడంలో ఇవి ఉపయోగపడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల స్పెషల్ ఆఫీసర్ కంది భవాని, కౌన్సిలర్లు పాక చిరంజీవి,దేప రమ్య రాజు, ఆశ వర్కర్లు, కళాశాల,పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పనుల పరిశీలన

మున్సిపల్ చైర్‌పర్సన్ సాత ప్రవీణ్ కుమార్



**క్రైమ్ మిర్రర్, శంకర్‌పల్లి:** శంకర్‌పల్లి పురపాలక సంఘం పరిధిలో సోమవారం (13-07-2026) నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ సాత ప్రవీణ్ కుమార్ మరియు మున్సిపల్ కమిషనర్ ఎ. యోగేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ, ఆన్‌లైన్ ఎంట్రీ ప్రక్రియలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులను సందర్శించి సవరణ కార్యక్రమం వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించేలా అవసరమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ సాత ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, పట్టణ ప్రజలు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తమ వివరాలను సరిచూసుకుని అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపులు చేయించుకోవాలని కోరారు. ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అవసరమైతే దీనికి పేపర్ స్టైల్ హెడ్డింగ్ లేదా ఫోటో క్యాప్షన్ కూడా సిద్ధం చేస్తాను.

# హయత్‌నగర్ డివిజన్‌లో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి శంకుస్థాపన

**ఎల్బీనగర్ జూలై 13,క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని ప్రస్తుత లెక్చరర్స్ కాలనీ దత్తాత్రేయ నగర్‌లో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారులు, డ్రైనేజీ, ఇతర మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు కొనసాగుతాయని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, సీనియర్ మహిళా నాయకురాలు సింగిరెడ్డి మల్లీశ్వరి రెడ్డి, జక్కిడి మల్లారెడ్డి, చంద్రారెడ్డి, రాంచంద్రారెడ్డి, పరమేష్‌తో పాటు కాలనీవాసులు రమేష్, వెంకట్ రెడ్డి, శోభన్, ఏడుకొండలు, యాదిరెడ్డి, కిరణ్, యాదగిరి రెడ్డి, రజని, నాగమణి, కుమారి తదితరులు పాల్గొన్నారు.





## భీమారం కేజీబీవీలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం నిర్వహణ

**విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ**

**ఆరోగ్య పరిరక్షణపై సర్పంచ్ ఉస్కామల్ల విజయలక్ష్మి అవగాహన**

**భీమారం జులై 13 (క్రైమ్ మిర్రర్):** స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో సోమవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి భీమారం గ్రామ సర్పంచ్ ఉస్కామల్ల విజయలక్ష్మి పున్నం చంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, నులిపురుగుల వల్ల పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం, ఎదుగుదల మందగించడం వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, చేతులను శుభ్రంగా కడుక్కోవడం, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం, వైద్య సిబ్బంది అందించే నులిపురుగుల నివారణ మాత్రలను తప్పనిసరిగా తీసుకోవడం ద్వారా ఈ సమస్యను నివారించవచ్చని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులకు నులిపురుగుల నివారణ ఆల్బెండజోల్ మాత్రలను అందించి వేయించారు. కార్యక్రమం ముగింపులో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు సర్పంచ్ ఉస్కామల్ల విజయలక్ష్మిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఏసు, కోమలి నాగరాజు, పాఠశాల ప్రిన్సిపాల్,పి ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహా శైవాక్ష యోగంతో చందిప్ప మరకత శివాలయంలో భక్తుల రద్దీ

**క్రైమ్ మిర్రర్, శంకర్‌పల్లి:** మహా శైవాక్ష యోగం, ఆరుద్ర నక్షత్రం, మాస శివరాత్రి ఒకే రోజు రావడం, అది కూడా సోమవారం కావడంతో శంకర్‌పల్లి మండలంలోని చందిప్ప గ్రామంలో వెలసిన 11వ శతాబ్దపు ప్రాచీన బ్రహ్మసూత్ర మరకత శివాలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. తెల్లవారుజాము నుంచే వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని పరమేశ్వరునికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయ ప్రాంగణం అంతా శివనామస్మరణతో మార్మోగింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ చైర్మన్ కుమార్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు తాగునీరు, క్యూలైన్లు, దర్శన ఏర్పాట్లు తదితర సౌకర్యాలను కల్పించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. కార్యక్రమం ప్రశాంతంగా, భక్తిశ్రద్ధల మధ్య కొనసాగింది.



# శంకర్‌పల్లిలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం ఘనంగా నిర్వహణ

- శంకర్పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సాత ప్రవీణ్ కుమార్



**క్రైమ్ మిర్రర్, శంకర్‌పల్లి:** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం శంకర్‌పల్లి స్థానిక మోడల్ స్కూల్‌లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, వైస్ చైర్‌పర్సన్ జూలకంటి శ్వేత పాండురంగారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ గోవిందమ్మ గౌడ్ పాల్ రెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఆల్బెండాజోల్ 400 మి.గ్రా. మాత్రలను పంపిణీ చేశారు. నులిపురుగుల నిర్మూలన ద్వారా పిల్లల శారీరక ఎదుగుదల మెరుగుపడటంతో పాటు రోగనిరోధక శక్తి పెరుగుతుందని, రక్తహీనత, కడుపునొప్పి వంటి సమస్యలను నివారించడంలో ఈ మాత్రలు ఎంతో ఉపయోగపడతాయని వైద్య సిబ్బంది వివరించారు.

అలాగే మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో కూడా పిల్లలకు ఆల్బెండాజోల్ మాత్రలు అందజేశారు. ఈరోజు ఏవైనా కారణాల వల్ల మాత్రలు తీసుకోలేకపోయిన పిల్లలకు జూలై 20న నిర్వహించే "మాప్-అప్ డే" సందర్భంగా తప్పనిసరిగా మాత్రలు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఁఅధికారుల సూచనల మేరకు 1 నుంచి 2 సంవత్సరాల పిల్లలకు అర మాత్రను పొడి చేసి, 2 నుంచి 19 సంవత్సరాల పిల్లలకు ఒక మాత్రను పొడి రూపంలో లేదా నమిలి మింగే విధంగా అందించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు తప్పనిసరిగా ఈ కార్యక్రమంలో పాల్గొనేలా సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# యూనిఫాంల తయారీపై కలెక్టర్ ప్రత్యేక సమీక్ష..!!

- కుట్టుపనిని వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు
- నాణ్యతా ప్రమాణాలతో సకాలంలో పంపిణీకి స్పష్టమైన సూచనలు
- క్షేత్రస్థాయిలో ప్రతిరోజూ పర్యవేక్షణకు అధికారులకు ఆదేశాలు



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ జిల్లాలోని సంక్షేమ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాంలను సకాలంలో అందించేందుకు కుట్టుపని ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో ఎస్సీ, బీసీ, గిరిజన, మైనారిటీ సంక్షేమ శాఖలు, విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో యూనిఫాంల తయారీ పురోగతిపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు యూనిఫాంల పంపిణీలో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి యూనిఫాం నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కుట్టుపని పురోగతిని ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి, ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వివిధ సంక్షేమ శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాలు, మెప్మా సంఘాలు పరస్పర సమన్వయంతో పనిచేసి యూనిఫాంల తయారీని త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు పాఠశాలలు ప్రారంభమైన వెంటనే యూనిఫాంలు అందేలా కార్యాచరణను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. సమావేశంలో స్థానిక అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, డీఆర్డీఓ బాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, ఎస్సీ అభివృద్ధి అధికారి సుకీర్తి జై భీం, మైనారిటీ సంక్షేమ అధికారులు నాగసాగర్, కుమారస్వామి, సంక్షేమ, మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలల జిల్లా కో-ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# రెసొనెన్స్ కళాశాలపై చర్యలకు జంకుతున్న అధికారులు

- బోర్డు లేదు,అసంపూర్తిగా బిల్డింగ్ పనులు
- గుట్టుచప్పుడు కాకుండా కళాశాల నిర్వహణ
- తల్లిదండ్రులకు కుచ్చుటోపీ పెడుతున్న రెసొనెన్స్ యాజమాన్యం
- చరవాణీకి స్పందించని డిఐఈవో
- జిల్లా కలెక్టర్ స్పందించాలంటున్న విద్యార్థి సంఘాలు విద్యార్థుల తల్లిదండ్రులు

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి జోన్ అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని డైరీ ఫార్మ్ వద్ద ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా గుట్టుచప్పుడు కాకుండా రెసొనెన్స్ జూనియర్ కళాశాలను నిర్వహిస్తూ తల్లిదండ్రుల విద్యార్థులకు కుచ్చుటోపి పెడుతున్న యాజమాన్యం. ఈ కళాశాలకు బిల్డింగ్ అనుమతులే కాదు కదా విద్యాశాఖ ఇంటర్ బోర్డ్ నుండి కూడా ఎలాంటి సరైన అనుమతులు లేకుండానే లక్షల్లో ఫీజులు దండుకుంటూ నిబంధనలకు విరుద్ధంగా కళాశాలలోనే పాఠ్యపుస్తకలను విక్రయిస్తూన్నారు. ఈ కళాశాలపై విద్యార్థి సంఘాలు పలుమార్లు విద్యాశాఖకు ఫిర్యాదు చేసిన పలు పత్రికల్లో కథనాలు వచ్చిన అధికారులు చర్యలు తీసుకోవడంలో వెనకడుగు వేస్తున్నారు. జిల్లా డిఐఇఓ కు ఫిర్యాదు చేసేందుకు చేరవాణిలో సంప్రదించగా ఫోన్ ఎత్తి సమాధానం చెప్పిన దాఖలాలు లేవని ఆరోపిస్తున్నారు. రెసోనెన్స్ కళాశాల యాజమాన్యంతో డిఐఈఓ కుమ్మక్కు అయి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతూ లక్షల్లో ఫీజులు దోచుకుంటూన్నారని బహిరంగ ఆరోపణలు చేస్తున్నారు. ఫిర్యాదులకు స్పందించకుండా చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తూ యాజమాన్యానికి సహకరిస్తూ విద్యార్థుల జీవితాల్లో చెలగాటమాడుతున్న డిఐఈఓపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు సైతం డిమాండ్ చేస్తున్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ విద్యను సమర్థవంతంగా నిర్వహించాలి

- చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమే ప్రీ ప్రైమరీ పాఠశాలల లక్ష్యం
- ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో విశ్వాసం పెంపొందించాలి
- వర్షాలకు దెబ్బతిన్న నార్లాపూర్ ప్రాథమిక పాఠశాల తరగతి గదులను పరిశీలించిన జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పెద్దకొత్తపల్లి మండలం కల్వకోలు గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) రమేష్ కుమార్ 30 మంది విద్యార్థులతో ప్రీ ప్రైమరీ తరగతులను ఘనంగా ప్రారంభించారు. విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అందించేలా ఏర్పాటు చేసిన తరగతి గదులను పరిశీలించి చిన్నారులకు ఉపాధ్యాయులు స్వాగతం పలికారు. విద్యార్థుల హాజరు, విద్యా బోధన ఏర్పాట్లు, తరగతి గదుల నిర్వహణ, బోధనా సామగ్రి వినియోగం తదితర అంశాలను పరిశీలించి, డిఇఓ ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఈఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. చిన్నారుల్లో బాల్య దశ నుంచే అభ్యాస నైపుణ్యాలు, భాషా సామర్థ్యం, సృజనాత్మకత, ఆలోచనా విధానం, సామాజిక విలువలు పెంపొందించేందుకు ప్రీ ప్రైమరీ విద్య ఎంతో కీలకమని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆంగ్ల మాధ్యమంలో ప్రీ ప్రైమరీ తరగతులను ప్రవేశపెట్టి ప్రభుత్వ పాఠశాలలను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు చిన్నారుల మానసిక స్థాయిని అర్థం చేసుకొని ఆటలు, పాటలు, కథలు, చిత్రాలు, కార్యాచరణ ఆధారిత బోధన ద్వారా అభ్యాసాన్ని ఆసక్తికరంగా మార్చాలని డిఇఓ సూచించారు. చిన్నారులలో పాఠశాలపై ఆసక్తి పెంపొందించడం ద్వారా వారి భవిష్యత్ విద్యాభ్యాసానికి ప్రీ ప్రైమరీ పాఠశాలలు బలమైన పునాది వేయవచ్చని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రతి విద్యార్థిని సొంత బిడ్డలుగా భావించి బోధించాలని కోరారు. విద్యా ప్రమాణాలను పెంపొందించడంతో పాటు క్రమశిక్షణ, పరిశుభ్రత, నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక వసతులు, సమర్థవంతమైన బోధన అందుతున్నాయనే నమ్మకం తల్లిదండ్రుల్లో కలిగేలా ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని అన్నారు. ప్రతి



విద్యార్థి ప్రతిభను వెలికితీసి ఉన్నత లక్ష్యాల వైపు నడిపించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు.అనంతరం డీఈఓ కొల్లాపూర్ మండలంలోని నార్లాపూర్ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న తరగతి గదులను క్షుణ్ణంగా పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు. విద్యార్థుల భద్రతకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దెబ్బతిన్న భవనాల మరమ్మతులు లేదా పునర్నిర్మాణానికి అవసరమైన సాంకేతిక నివేదికలు, అంచనాలు, ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేసి సంబంధిత శాఖలకు పంపించాలని మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. భవనాల మరమ్మతులు పూర్తయ్యే వరకు విద్యార్థుల విద్యకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ తరగతి గదులను ఏర్పాటు చేసి బోధన కొనసాగించాలని డిఇఓ రమేష్ కుమార్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థులకు సురక్షితమైన వాతావరణం కల్పించడం, మౌలిక వసతుల అభివృద్ధి, నాణ్యమైన బోధన అందించడం వంటి అంశాలపై విద్యాశాఖ ప్రత్యేక దృష్టి సారిస్తోందని డీఈఓ రమేష్ కుమార్ తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా సంస్కరణలను విజయవంతం చేయడంలో ప్రతి ఉపాధ్యాయుడు, విద్యాశాఖ అధికారి సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి వెంకటయ్య , పెద్దకొత్తపల్లి మండల విద్యాధికారి ఉమాదేవి, కొల్లాపూర్ ఎంఈఓ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# దళితుల స్మశాన వాటికలకు రక్షణ కల్పించాలి

**అక్రమదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**



**భువనగిరి, జూలై 13(క్రైమ్ మిర్రర్):** భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామం లో అన్యాక్రాంతానికి గురవుతున్న దళితుల స్మశాన వాటికకు రక్షణ కల్పించాలని, అక్రమదారులపై చర్యలు తీసుకోవాలని కొండమడుగు సార్ నర్సింహ , కొండమడుగు రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం భువనగిరి మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన దళితులు ఆక్రమణకు గురవుతున్న దళితుల స్మశాన వాటికకు రక్షణ కల్పించాలని, సర్వే చేసి చుట్టూ హద్దురాలను పెట్టాలని, ప్రభుత్వం నుండి ప్రహరీ గోడ నిర్మించాలని కోరుతూ భువనగిరి మండల తహశీల్దార్ జగన్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన దళితులు మాట్లాడుతూ 100 పైగా దళిత కుటుంబాలు గ్రామంలో నివసిస్తున్నామని గత 200 సంవత్సరాలకు పైగా రాయగిరి ప్రాంతానికి చెందిన ఆనాటి దొర భూమి సర్వే నెంబరు 285 లోని రెండు ఎకరాలకు పైగా భూమిలో చనిపోయిన పూర్వీకుల నుండి బొంద పెడుతున్నామని తెలిపారు. ఇదే సర్వే నెంబర్లు కౌల్ చేసుకుంటున్న రైతులు ఆ స్మశాన భూమిని ఆక్రమించుకుంటే 2001 సంవత్సరంలో ఆనాటి భువనగిరి ఎమ్మార్వో ఆస్మశాన వాటికను సందర్శించి సర్వే చేసి హద్దురాళ్ళు పెట్టి 20 గుంటల భూమిని కేటాయించగా నేడు ఆ భూమి కొంతమేర ఆక్రమణకు గురైందని తెలిపారు. 20 గుంటల స్మశాన వాటికను కేవలం ఏడు గుంటలు మాత్రమేనని పక్కనున్న రైతులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వెలిబుచ్చిన. ఇప్పుడున్న స్మశాన వాటికలోని గోరీలను కూడా ధ్వంసం చేస్తున్నారని, కూలగొడుతున్నారని, ప్రతి పంటకు కొంత భూమిని తోవ్వుతున్నారని దళితుల స్మశాన వాటికను గోరీలను తవ్వడమంటే దళితులను అవమానపరచడమేనని తెలిపారు. ఇప్పటికైనా దళితుల స్మశాన వాటికకు రక్షణ గోడ లేదా ఫెన్సింగ్ నిర్మించేలా స్థానిక గ్రామ పంచాయతీ సర్పంచ్, కార్యదర్శి బాధ్యత తీసుకొని నిధులు కేటాయించాలని, తహశీల్దార్ వెంటనే స్పందించి భూమిని సర్వే చేసి, ఆక్రమణలను తొలగించాలి, స్మశాన వాటికకు వెళ్లేందుకు శాశ్వత రహదారి, స్నానాలకు నీటి సౌకర్యము, దింపుడు గల్లము కూడా ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ కొండమడుగు అశోక్ , గ్రామానికి చెందిన కొండమడుగు చంద్రయ్య, పోశయ్య, రవి , సాయిలు, స్వామి, కుమార్, ప్రశాంత్, రామ నరసింహ, కాసారం మల్లయ్య, వంటల స్వామి, పల్లెర్ల మల్లేశం, బూరుగు యాదగిరి, బోనగిరి బాలయ్య, గంధ మల్ల బాలరాజు, పల్లెపాటి పాండు, కర్ణాకర్, కర్రె మధు, బుద్ధ విరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా తరలిస్తున్న పశువులు పట్టివేత

**చౌటుప్పల్,జులై 13,క్రైమ్ మిర్రర్:** సూర్యాపేట జిల్లా, కోదాడ సంతలో పశువులను కొనుగోలు చేసి చౌటుప్పల్ మీదుగా హైదరాబాద్ తరలిస్తుండగా సోమవారం చౌటుప్పల్ పోలీసులు పట్టుకున్నారు. సిఐ మన్మధ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.... హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, సీతారాం రెడ్డి లు పెట్రో మొబైల్ 1 వీధులను నిర్వర్తిస్తుండగా, అక్రమంగా పశు వులను తరలిస్తున్నారని అందిన సమాచారం మేరకు వలిగొండ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా టాటా ఇన్ట్రా వి 30 టి.ఎస్ 04 యూడి 5246 గల వాహనాన్ని అనుమానాస్పదంగా ఆపి తనిఖీ చేయగా అందులో మొత్తం 09 పశువులు ఉన్నాయి,5 ఆవులు, 04 ఎద్దులు ఉన్నట్లు తెలిపారు. సూర్యాపేట జిల్లా, కోదాడ పట్టణానికి చెందిన వాహనం డ్రైవర్ షేక్ యాకుబ్ ( 32) ఆట్టి పశువులను కోదాడ సంతలో కొనుగోలు చేసి హైదరాబాద్ కి తరలిస్తున్నట్లు నిందితుడు అంగీకరించగా పోలీసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**ఎల్బీనగర్ జులై 13,క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** వేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఓ వ్యక్తి దుర్మరణం చెందిన ఘటన హయత్ నగర్ లో సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం, సూర్యనగర్ కాలనీ, హయత్‌నగర్‌కు చెందిన చౌడబోయిన ఆదినారాయణ (35), తండ్రి వెంకటేశ్వర్లు, కూలీగా పనిచేస్తున్నాడు. సోమవారం ఆటోనగర్‌లో ఇసుక పనికి వెళ్లి తన స్ప్లెండర్ ప్లస్ ద్విచక్ర వాహనం (నంబర్: టీ ఎస్ 07జి డబ్లు 2704)పై ఇంటికి తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలో కనకదుర్గ బార్ అండ్ రెస్టారెంట్ దాటిన అనంతరం సర్వీస్ రోడ్డుపై వెనుక నుంచి వచ్చిన ఆర్టీసీ బస్సు (నంబర్: టీ ఎస్ 04జెడ్ 0260) అతివేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో ఆదినారాయణ రోడ్డుపై పడిపోగా, బస్సు వెనుక చక్రాలు అతని తలపై నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య పుణ్యవతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు హయత్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా జనరల్ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.